క్లుప్తంగా

రేపు వాహనాల వేలం

సంబేపల్లె : ఈనెల 25వ తేదీన (గురువారం) స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన వాహనాలకు వేలంపాట నిర్వహించనున్నట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం 5 గంటలకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని వారు కోరారు.

బాధ్యతల స్వీకరణ

రామాపురం : మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా ఏ.సిద్దేశ్వరయ్య మంగళవారం బాధ్యతలు చేపట్టారు. కోడూరు మండలంలో ఎన్నికల విధుల నుంచి బదిలీపై రామాపురం డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఇక్కడ డీటీ విధులు నిర్వహించే అరవింద్ కిషోర్‌ను కోడూరు తహసీల్దార్ కార్యాలయానికి ఎన్నికల విధులకు బదిలీపై వెళ్లినట్లు తెలిపారు.

ఉత్తమ ఫలితాలతో భవిష్యత్

లక్కిరెడ్డిపల్లె : ఉత్తమ ఫలితాలతో ఉజ్వల భవిష్యత్ సాధించవచ్చని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి అన్నారు. సోమవారం విడుదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. పాఠశాలకు చెందిన ఎస్‌ఎండీ అక్రమ్ 578, పసుపులేటి గిరిధర్ 567, పసుపులేటి అఖిల 552 మార్కులు సాధించినందుకు మంగళవారం ఉపాధ్యాయులు వారిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగయ్య, అధ్యాపకులు రాజ్ కుమార్, సుధాకర్, నిత్య పూజయ్య, శ్రీనివాసులు, శ్రీకళ, సుజాతమ్మ, విజయ, విజయకుమారి, ప్రసాద్, జుమ్రుద్ బేగం, సుమియా తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణం

సిద్దవటం : మండలంలోని కడపాయపల్లి గ్రామంలో మంగళవారం శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం వద్ద సీతా రాముల ఉత్సవ మూర్తులకు వైభవంగా కల్యాణం నిర్వహించారు. వేద పండితులు నాగరాజుశర్మ కల్యాణ వేడుకను జరిపించారు. కల్యాణ వేడుకకు జెడ్పీ చైర్మన్, రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి రూ.20వేలు అందజేశారని స్థానిక నాయకుడు శివరామిరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కళాశాల నిర్వహణకు అనుమతులు హర్షదాయకం

గాలివీడు : 2024-25 విద్యా సంవత్సరానికి మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతుల నిర్వహణకు అనుమతులు మంజూరు చేయడం హర్షదాయకమని వైస్ ఎంపీపీ ఎం.యదుభూషన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కృషితో నిరుపేద విద్యార్థుల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మోహిద్దీన్ మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో ఒక్కొక్క గ్రూపులో 40 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

పదవీ విరమణ తప్పనిసరి



ఉపాధ్యాయురాలిని సత్కరిస్తున్న ఎంఈఓలు

చిన్నమండెం : ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ఎంఈఓలు శివనాయక్, ఆంజనేయులు తెలిపారు. మండల పరిధిలోని మల్లూరు జెడ్పీ హైస్కూల్‌లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న రహమత్ బీ పదవీ విరమణ సందర్భంగా మంగళవారం సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా విద్యాశాఖకు రహమత్‌బీ అందించిన సేవలు మరువలేనివన్నారు.

వేడుకగా నవమి ఉత్సవాలు

రాజంపేట రూరల్ : భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీరామనవమి వేడుకలు 7వ రోజు అయిన సోమవారం పట్టణ, గ్రామ స్థాయిలో వేడుకగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాలలోని శ్రీ కోదండ రామాలయాల వద్ద పెద్ద ఎత్తున భజనలు చేస్తూ భక్తులు, ప్రజలు భక్తిని చాటుకుంటున్నారు. ప్రతి రోజు ఉదయం వంతుల వారిగా ఆలయాల వద్ద భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వేడుకల అనంతరం శ్రీరామచంద్రమూర్తికి అత్యంత ప్రీతి కరమైన శనగలు, పానకం, వడపప్పు, కొబ్బెరలను వితరణ చేసి భక్తిని చాటుకుమటున్నారు. భువనగిరిపల్లెలో సీతారాములను 7వ రోజు ధనలక్ష్మీ అలంకారంలో దర్శనమిచ్చారు.

ఫలితాల్లో విభిన్న ప్రతిభావంతుల ప్రతిభ

సంబేపల్లె : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పాఠశాల తరపున హాజరైన ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులు (దివ్యాంగ విద్యార్థులు) నూరుశాతం ఫలితాలు సాధించి ప్రతిభ చూపారని సంబేపల్లె జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నుంచి మొత్తం ఆరు మంది పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించారన్నారు. వారిలో మిట్ట శిరీషా 366, శివసాయి కుమార్ 302, పాల గణేష్ 294, ఎన్.నౌజియా 287, రెడ్డి శ్రీకాంత్ 279, ధనయ్య 236 మార్కులతో ఉత్తీర్ణత సాధించారన్నారు.

అభిమాన సంద్రం వెంట రాగా..

అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన కొరముట్ల శ్రీనివాసులు

- ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలోనే నియోజకవర్గ అభివృద్ధి
- నాయకులు, కార్యకర్తల నడుమ పట్టణంలో భారీ ర్యాలీ
- మరోసారి అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన కొరముట్ల



కొరముట్లకు హారతులు పడుతున్న మహిళలు

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొరముట్ల శ్రీనివాసులు అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. అపూర్వ కార్యక్రమానికి ఆయన వెంట పలువురు నియోజకవర్గ నాయకులు, వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజల ఆశీస్సులతో నామినేషన్ వేశారు. అంతకుముందు రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎం.బాబుల్ రెడ్డి, పి.సుకుమార్ రెడ్డి, ఆర్.ధ్వజారెడ్డి, ఎం.హేమనవర్మ, సి.శ్రీనివాసులు రెడ్డి, వి.సాయికిషోర్ రెడ్డిల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం చేరుకొని నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల ఆశీస్సులు నాయకులు సహకారంతో శాసనసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో తనకు, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి వెన్నంటే ఉంటూ తమను నడిపిస్తున్న ప్రతి కార్యకర్తకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం దశాబ్దాల కాలంగా వెనుకబడి ఉంటే కేవలం ఈ ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహకారంతో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి, ప్రతి కుటుంబానికి పథకాలు అమలు చేస్తూ నిష్పక్షపాతంగా సేవ చేశామన్నారు. మరోసారి పథకాలు, అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగడానికి మరోమారు తమకు అవకాశం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ఎల్లో మీడియా ఎన్ని దుష్ప్రచారాలు చేసినా, కుట్రలు చేసినా చివరకు మంచితనమే గెలుస్తుందన్నారు. పేరుపేరున ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని, నియోజకవర్గ రుణం తీర్చుకుంటానని ఆయన పేర్కొన్నారు.

జై జగన్ నినాదాలతో హోరెత్తిన కోడూరు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా కొరముట్ల శ్రీనివాసులు నామినేషన్ కార్యక్రమం, ర్యాలీ రైల్వేకోడూరులో జాతర వాతవరణంలా సాగింది. దారిపొడవునా కార్యకర్తలు, నాయకులు జై జగన్, జై శీనన్నా అంటూ నినాదాలతో పట్టణం హోరెత్తింది. ర్యాలీలో ప్రత్యేకంగా డప్పు వాయిద్యాలు, డీజేలు, బాణసంచా పేలుళ్లతో మోతమోగింది. ముఖ్యంగా యువత, మహిళలు పెద్దఎత్తున పాల్గొని కొరముట్ల శ్రీనివాసులకు సంఘీభావం తెలిపారు.

ఆలయాలు, మసీదు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

నామినేషన్ పత్రాలతో మొదటగా గంగమ్మ మిట్టలో కొలువైన గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్థానిక భుజంగేశ్వర ఆలయం, వెంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయాలలో నామినేషన్ పత్రాలకు వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి కొరముట్ల వేదపండితుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. అలాగే స్థానిక పురాతన మసీదు, లూథరన్ చర్చిలలో ముస్లిం సోదరులు, పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో జెడ్పీటీసీ రత్నమ్మ, ఉప సర్పంచ్ తోట శివసాయి, ఆర్‌సీ సురేష్ బాబు, మార్కెట్ చైర్మన్ ముద్దనూరు సుబ్బరామరాజు, ఎల్‌వీ మోహన్ రెడ్డి, అంబటి మురళీ, సీహెచ్ రమేష్, మందల నాగేంద్ర, గుంటిమడుగు సుధాకర్ రాజు, ఆదాం, కరీముల్లా, అబ్దుల్ రౌఫ్, ఆర్‌వీ రమణ, రామచంద్రారెడ్డి, మల్లికార్జున, ముజీబ్, ఇర్ఫాన్, సలామ్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి కోసం జగన్‌ను గెలిపిద్దాం



ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఘన స్వాగతం పలుకుతున్న నాయకులు

వీరబల్లె (రాయచోటి టౌన్) : రాజంపేట నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ దూసుకుపోతోంది. మంగళవారం వీరబల్లె మండల కేంద్రంతోపాటు పంచాయతీ పరిధిలోని పెద్దహరిజనవాడ, ఆసాదివాండ్లపల్లె, బొంగవాండ్లపల్లె, కెఎంపల్లె, బట్టుపల్లె, ఈడిగపల్లె, తొట్టికాడ ఈడిగపల్లె గ్రామాలలో రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలు, కార్యకర్తలు వారికి పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధి జరగాలంటే వైఎస్సార్‌సీపీకే ఓటు వేయాలని ఓటర్లను కోరారు. సీఎం వైఎస్ జగన్‌తోనే సమన్యాయం సాధ్యమన్నారు. తాను వీరబల్లె మండల మనుమడినని తనను ఎప్పుడు ఈ మండల ప్రజలు అక్కున చేర్చుకొంటున్నారని, ఈ ఎన్నికల్లోనూ అలానే అక్కున చేర్చుకొని తనను, ఆకేపాటి అమరనాథరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగనన్న పాలనలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు దళారీలతో సంబంధం లేకుండా నేరుగా అర్హులకే చేరాయని తెలిపారు. ప్రచారంలో వీరబల్లె సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి, రాజంపేట నియోజకవర్గ నాయకుడు గాలివీటి మదన్ రెడ్డి, గాలివీటి వీరనాగిరెడ్డి, వంగిమళ్ల మధుసూదన్‌రెడ్డి, కుళ్లాయి రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, రామాంజులరెడ్డి అమర్నాథరెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకట్రాజాజు, రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

ఆకేపాటి బీ-ఫాంను ఆర్‌ఓకు అందజేసిన ముస్లిం నేతలు



రాజంపేట ఆర్‌ఓకు ఆకేపాటి బీ-ఫాంను అందజేస్తున్న రాజంపేట ముస్లిం నేతలు

రాజంపేట : రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన బీ-ఫాంను రిట్నరింగ్ ఆఫీసర్ టి.మోహనరావుకు రాజంపేట ముస్లిం నేతలు అందజేశారు. మంగళవారం ఆర్వోను కలిసి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జాహిద్‌అలీ, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మసూద్ అలీఖాన్, ముస్లిం పెద్దలు హైదర్, ఖలీల్, ఖాజామొహిద్దీన్‌లు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



ఇంటింటి ప్రచారంలో అజయ్‌రెడ్డి తదితరులు

పెనగలూరు (ఓబులవారిపల్లె) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం ముద్రపల్లె పంచాయతీలో సర్పంచ్ యలమంచి శివయ్యనాయుడు ఆధ్వర్యంలో ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముద్రపల్లి, గోవిందపల్లి, రాజుపాలెం, లక్ష్మీపురం, కడియంవారిపల్లి, ఎస్సీ, ఎస్టీ గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందడంతో పల్లెపల్లెనా అభివృద్ధి ఛాయలు కనిస్తున్నాయన్నారు. మరింత మెరుగైన సంక్షేమం జరగాలంటే జగనన్నను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిథున్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అంతకు ముందు సర్పంచ్ శివయ్యనాయుడు భారీగా టపాసులు, బ్యాండ్ మేళం, గజమాలలతో వారికి స్వాగతం పలికారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ విజయ రెడ్డి, జెడ్పీటీసీ సుబ్బరాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కేతా చక్రపాణి, మాజీ సర్పంచ్ రవీంద్ర నాయుడు, సిద్దవరం శ్రీనివాసులు రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కామసూరు నరసింహారెడ్డి, రెడ్డయ్య రెడ్డి, సానా రెడ్డి, వెంకటరెడ్డి, పెనగలూరు సొసైటీ ఉపాధ్యక్షుడు కందల జయరామయ్య, శ్రీపతి రెడ్డి, వజ్రకరూర్ రెడ్డి, నరసయ్య నాయుడు, బాలు శివయ్య నాయుడులతోపాటు భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి వైఎస్ జగన్‌తోనే సాధ్యం

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సీఎం జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని వైస్ ఎంపీపీ విజయ్ రెడ్డి అన్నారు. మంగళవారం ముద్రపల్లి పంచాయతీలో ఉన్న అజయ్‌రెడ్డి ఓ గ్రామంలో ప్రచారం చేస్తే విజయ్ రెడ్డి మరో గ్రామంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంగా జగనన్న అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి ప్రతి ఒక్కరి మనస్సులో గూడు కట్టుకున్నారని ఆయన కొనియాడారు. ఈ ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని వారు కోరారు. ఆయన వెంట నరసయ్యనాయుడు, ఆంజనేయులు రెడ్డి, వెంకటసుబ్బయ్య, గంగయ్య నాయుడులతోపాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఆకేపాటి తనయుడు



ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని మహిళలను అభ్యర్థిస్తున్న సాయిభరత్‌రెడ్డి

సిద్దవటం : మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మంగళవారం సిద్దవటంలోని వీధుల్లో సిద్దవటం మండల ఇన్‌చార్జి మేడా మధుసూదన్‌రెడ్డి, రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి తనయుడు ఆకేపాటి సాయి భరత్‌రెడ్డి, గడప గడపకు తిరుగుతూ కరపత్రాలను అందిస్తూ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి, ఎంపీ అభ్యర్థి పి.వి.మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఏకుల రాజేశ్వరిరెడ్డి, పల్లె సుబ్బరామిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకుడు సింగం క్రిష్టారెడ్డి, మండల కన్వీనర్ నీకంఠారెడ్డి, ఆలం క్రిష్ణచైతన్య, వైస్ ఎంపీపీ శ్రీనివాసులరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్‌నూర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం



ఎన్నికల ప్రచారంలో అఖిల్‌రెడ్డి, నాయకులు

రాజంపేట రూరల్ : రాష్ట్రాభివృద్ధి కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయిద్దామని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి కుమారుడు సాయి అఖిల్‌రెడ్డి కోరారు. మండల పరిధిలోని కె.బోయినపల్లి పంచాయతీలో సోమవారం ఏపీఐఐసీ డైరెక్టర్ టి.వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పీసీ యోగీశ్వరరెడ్డి, వైస్ చైర్మన్ డి.భాస్కర్‌రాజు, పార్టీ మండల కన్వీనర్ బి.రామ్మోహన్‌నాయుడు, డి.పెంచలయ్యలతో కలిసి గడప గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన సంక్షేమాన్ని వివరిస్తూ, వచ్చే ఎన్నికల వైఎస్సార్‌సీపీ గెలుపు ఆవశ్యకతను ఓటర్లకు తెలియజేశారు. ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ఒక ఓటు, ఎమ్మెల్యేగా ఆకేపాటి అమరనాథరెడ్డికి మద్దతుగా ఒక ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ బోగారాజ, ఎంపీటీసీ మధు, స్థానిక నాయకులు బొడిశెర్ల శివయ్య, బొడిచెర్ల సుబ్బరాయుడు, మేడా కృష్ణయ్య, మేడా శ్రీరాములుతోపాటు వివిధ విభాగాల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

బాబు వస్తే రాష్ట్రం రావణకాష్టమే



ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డిలు

రామాపురం : ప్రతి ఒక్కరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి రెడ్డప్పగారి రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పొత్తుకూరుపల్లెలో గ్రామ, మండల స్థాయి నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ అబద్ధాలు చెప్పేవాడికి లొంగిపోతే పేదవాడికి ఆక్సిజన్ దొరకదు. పేదవాడి ఆక్సిజన్ సీఎం వైఎస్ జగన్, ఆ ఆక్సిజన్‌ను కాపాడుకోవాలని ప్రజలను కోరారు. సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలనే అమలు చేస్తామంటున్న చంద్రబాబు మనకు అవసరమా? దారుణమైన పాలన చేసిన చంద్రబాబును భగవంతుడు వదలడు. బాబు కడుపులో అధికార ఆకలి దహించిపోతుంది. అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తాడని, అబద్ధాలు చెప్పి అర్జెంటుగా అధికార కుర్చీలో కూర్చోవాలని చంద్రబాబు చూస్తున్నారన్నారు. ఓటర్లు ఆలోచన చేయాలి, చంద్రబాబు తాను చేసిన పాపాలకు భగవంతుడు వేసిన శిక్ష చంద్రబాబు ఇంకా అనుభవించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమంతో పేదల ఆర్థికస్థితిని మార్చాం

- రామాపురం మండలంలోని నల్లగుట్టపల్లె, రాయచోటి రూరల్ మండలం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ముమ్మర ప్రచారం
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు రమేష్‌కుమార్‌రెడ్డి, గడికోట మోహన్‌రెడ్డిలు



రాయచోటి టౌన్: వృద్ధురాలితో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డిలు



రాయచోటి అర్బన్: భట్టువీధిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సతీమణి శివలలిత



రాయచోటి టౌన్: నల్లగుట్టపల్లెలో ఇంటింటి ప్రచారంలో..

రామాపురం : సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి.. మరోమారు జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మోహన్‌రెడ్డి, ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నల్లగుట్టపల్లె బీసీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం ఆద్యంతం ప్రజల నుంచి నీరాజనాలు లభించాయి. సంక్షేమంతో పేదల ఆర్థిక స్థితిని మార్చామని, అందరి ఆశీర్వాదంతో వైఎస్ జగన్ సీఎం అయితే మరింత సంక్షేమ ఫలాలు అందుతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జనార్దన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, మార్కెట్ యార్డు చైర్మన్ విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపీపీలు రవిశంకర్‌రెడ్డి, బాబు, ఆంజనేయులు, సర్పంచ్ నాగభూషన్‌రెడ్డి, సూరం వెంకటసుబ్బారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మురళీధర్‌రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్ : అపూర్వ స్వాగతాలు, కర్పూర హారతుల నడుమ ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డిలకు ప్రజలు నీరాజనాలు పలికారు. మంగళవారం రాయచోటి రూరల్ పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామంలో ఇంటింటి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి రెండు మీ ఇంటికే రావాలంటే తప్పకుండా జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకోవాలని తెలిపారు. అలాగే రాయచోటి అభివృద్ధి చెందాలంటే ఫ్యాన్‌కు ఓటు వేయాలన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సీఎం వైఎస్ జగన్ అభివృద్ధి పథం నడిపించారని, అభివృద్ధి కొనసాగాలంటే సీఎంగా జగనే గెలవాలన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా వలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమం అందించడం ఒక్క వైఎస్సార్‌సీపీకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ నాయకుడు పల్లపు రమేష్, ఎస్‌కెహుస్సేన్, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి అర్బన్ : శ్రీకాంత్‌రెడ్డిని మరోమారు రాయచోటి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని ఆయన సతీమణి శివలలిత ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం ఆమె మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సీపీ నేతలతో కలసి పట్టణంలోని గాంధీ బజారు, కంసలవీధి, భట్టువీధి, త్రివేణి హోటల్ వీధి, పోస్టాఫీసువీధి, నాదనవీధి, రెడ్డి గఫూర్‌సాహెబ్‌వీధి, త్యాగరాజవీధి, బ్రహ్మణవీధిలలో ఇంటింటి ప్రచారం చేశారు. జగనన్న ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ శ్రీకాంత్‌రెడ్డికి ఓట్లువేయాలంటూ కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జబీన్, వైఎస్ఆర్‌సీపీ నేతలు అన్నాసలీం, బేపారి మహమ్మద్‌ఖాన్, రియాజ్ అహమ్మద్, ఫయాజ్ అహమ్మద్, రౌనఖ్ హుస్సేన్, సాదక్‌అలీ, బుజ్జిబాబు, ఆర్యవైశ్య సంఘం నేత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

సిద్దవటం : మండలంలోని కనుమలోపల్లి గ్రామానికి చెందిన సింగన నాగమునిరెడ్డి(65) ఈయన గత నెల నుంచి పక్షవాతంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఆకేపాటి సాయిభరత్‌రెడ్డి మృతదేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రపంచాన్ని చూపే గవాక్షాలు పుస్తకాలు

సంబేపల్లె : పుస్తకాలు ప్రపంచాన్ని చూపే గవాక్షాలాంటివే కాకుండా మనోవికాసానికి దోహదం చేసే చక్కని నేస్తాలని సంబేపల్లె జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి అన్నారు. విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా పాఠశాల విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం పాఠశాల గ్రంథాలయంలోని పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ చిరిగిన చొక్కానైనా తొడుక్కో, మంచి పుస్తకం కొనుక్కో అనే సూక్తిని విద్యార్థులు మరవరాదన్నారు. పుస్తకాలను చదవడం ఒక కల అని, వేగంగా చదవడంతోపాటు అర్థం చేసుకుంటూ చదవడం కూడా ముఖ్యమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.